జీయస్ రాజరాజేశ్వరి



# పవిత్రప్రేమ

కాలేజీలో లాస్ట్అవర్ జరుగుతూ ఉంది. బి.ఏ. సెకండ్ ఇయర్ క్లాసులో తెలుగు లెక్చరర్ రమణమూర్తిగారి కంఠం ఖంగున మ్రోగుతోంది. ఆరోజు పాఠం రసవత్తరంగా సాగుతూంది. లాస్ట్అవర్ అయినా కూడా విద్యార్థులు ఎంతో శ్రద్ధగా వింటూ ఉన్నారు. మూడవబెంచీలో చివరగా కూరున్న లత మాత్రము పరాకుగా చిరాకుగా ఉంది. ఉదయము నుండి ఆమె మనసులో ప్రసాద్ మెదులుతున్నాడు ఆరోజు. ప్రసాద్‌ను కలసి వారము రోజులయింది, ఇన్నిరోజులు కలుసుకోకుండా ఎప్పుడూ ఉండలేదు. ఎందుకని ప్రసాద్ తమ ఇంటికి ఈవారం రోజులనుంచీ రావటము లేదో ఎంత ఆలోచించినా లతకు అర్థము కావటములేదు. పోనీ ప్రసాద్ పనిచేసే బ్యాంకుకు తనే వెళదామా అంటే అక్కడికి వెళ్ళటానికి మనసు ఒప్పటములేదు. ఎందుకు ప్రసాద్ రావటములేదు; ఎలా అతన్ని కలవడము అన్న ఆలోచనలలో ఉన్న లతకు మాస్టారు అడుగుతున్న ప్రశ్న వినిపించనే లేదు. "ఏం లతా ఏదో పరాకు చిత్తగిస్తున్నావు. ఏమిటంత ఆలోచన దేన్నిగురించి?" అన్న రమణమూర్తిగారి ప్రశ్న లతను ఈ లోకంలోనికి తెచ్చింది. ఏమీ లేదన్నట్టుగా కంగారుగా తల ఊపి క్లాసంతా తననే గమనించటముచూసి తన పరాకుకు సిగ్గుపడుతూ తల దించుకుంది లత. ఇంతలో బెల్ మ్రోగటముతో ఒక్కసారిగా కోలాహలము చెలరేగింది క్లాసులో.

ఆరోజు లత స్నేహితురాలు నీరజ రాలేదు కాలేజీకి. లత, నీరజలవి దగ్గర దగ్గర ఇళ్ళే కాలేజీకి ఇద్దరూ కలసి వస్తూఉంటారు. ఆరోజు నీరజకు పెళ్ళిచూపులు. అందుకే కాలేజీ రాలేదు నీరజ. నీరజను చూడటానికి వచ్చిన అతను ఎలా ఉన్నాడో ఏమో. నీరజకు నచ్చాడోలేదో కుదిరితే వెంటనే పెళ్ళిచేస్తాము అన్నారు వాళ్ళఅమ్మగారు అని అనుకుంటూ రోడ్డు ప్రక్కగా నడుస్తూ ఉంది లత. పెళ్ళి అనేమాట గుర్తురాగానే ప్రసాద్ గుర్తువచ్చాడు లతకు. 'లతా' అన్న పిలుపు వినిపించి ఎవరా అని వెనక్కు తిరిగి చూసింది. ప్రసాద్ నవ్వుతూ తనవెపే వస్తూ ఉండటము చూసి సంతోషపడింది. కాని సంతోషపు ఛాయలేవీ ముఖంమీద కనపడకుండా జాగ్రత్తపడి రోడ్డు ప్రక్కగా ఆగి నిలుచుంది. లత ముఖంచూసి ఆమెకు కోపం వచ్చిందని గ్రహించాడు ప్రసాద్. "సారీ లతా అనుకోకుండా మాఊరు వెళ్ళవలసి వచ్చింది. నీకు చెప్పటానికి టైమ్ లేకపోయింది" అన్నాడు ప్రసాద్. "చెప్పాలని ఉంటే టైమ్ ఉంటుంది" అన్నది లత ఇంకా మూతి ముడుచుకునే ఎటోచూస్తూ. "చెప్పానుకదా లతా టైమ్‌లేదని. నిజంగానే టైమ్ లేకపోయింది. ఎక్కడికీ ఇంటికేనా" అన్నాడు ప్రసాద్. "కాదు కాలేజీకి" అంది లత పెంకిగా. లత కోపంచూసి ప్రసాద్‌కు నవ్వు వచ్చింది. "ఊ! ఇక 5 గంటలకు నీకోసం నాకోసం కాలేజీ తెరుస్తారు ప్రేమ పాఠాలు చెప్పటానికి. అప్పుడు పోదాములే ఇద్దరమూ "అని చిలిపిగా అని". పద నేనూ వస్తున్నాను మీ ఇంటికి. అసలు మీ ఇంటికే వెళదామని వస్తున్నాను. దారిలోనే దేవిగారి దర్శనమయింది. ఇప్పుడు నీతోవచ్చి నీకు విసుగుపుట్టే వరకు మీఇంట్లో ఉండి వెళతాను. సరేనా" అన్నాడు ప్రసాద్. ఈ మాటలతో లత ముఖము ప్రసన్నంగా మారింది, ఇద్దరూ ఏవో కబుర్లు చెప్పుకుంటూ లత ఇల్లు చేరుకున్నారు.

వీళ్ళ మాటలు విని లత అమ్మగారు కమలమ్మగారు బయటకువచ్చి "వారం రోజుల నుంచీ కనిపించటము లేదేమిటి నాయనా" అన్నారు కూర్చోమని ప్రసాద్‌కు కుర్చీ

ఇతర కులాలవారు తమ వృత్తులు వదలి బడులలో కాలేజీలలో చేరిపోయారు. వ్యాపార వ్యవసాయ రంగాలలో ముందంజ వేసి రాజకీయ సాహిత్య రంగాలలో ప్రవేశించి తమ అధిక్యతను చూపించుకున్నారు డబ్బుంది ఆ డబ్బుతో అన్నీ సాధించి చేసి చూపించారు.



చూపిస్తూ "అనుకోకుండా చిన్న పనితగిలి ఊరెళ్ళానండీ" అన్నాడు ప్రసాద్. "ఇంటిదగ్గర అంతా కులాసాయేనా అమ్మ ఆరోగ్యముఇప్పుడెలాఉంది ఆమధ్య జ్వరమొస్తుంది అన్నావు" అన్నారు కమలమ్మగారు "అంతా కులాసానే నండీ" అన్నాడు ప్రసాద్. ప్రసాద్ తల్లికీ, కమలమ్మగారికీ ఏదో దూరపు చుట్టరికము ఉంది ఆ చుట్టరికాన్ని పురస్కరించుకునే ప్రసాద్‌కు ఆ ఊర్లో ఉద్యోగము వచ్చినపుడు రూమ్ దొరకక వారంరోజులు కమలమ్మగారింట్లోనే ఉన్నాడు అప్పుడే లతతో పరిచయము ఏర్పడింది ప్రసాద్‌కు ఆ వారము రోజులు లతను పరిశీలించిన తరువాత లత నడవడిచూసి ముచ్చటపడ్డాడు. ఆమె మీద ఇష్టము పెంచుకున్నాడు ఆ తరువాత తన వాక్చాతుర్యముతో లతను తనవైపుకు త్రిప్పుకోగలిగాడు

వీళ్ళిద్దరి చనువును చూసిన లత తల్లిదండ్రులకు వీళ్ళిద్దరినీ ఒకటిచేస్తే బాగుంటుంది అనిపించింది. ఆ ఆలోచన మనసులో ఉంచుకొని వాళ్ళిద్దరి స్నేహానికి అభ్యంతరాలేమి చెప్పలేదు వాళ్ళు. అందుకనే వాళ్ళిద్దరి పరిచయము ప్రేమలోకి దిగినా గమనించి కూడా గమనించనట్లు ఊరుకున్నారు

"పిన్నిగారూ అమ్మ పిలుస్తున్నది మిమ్మల్ని ఏదో చిన్నపని ఉందట." అన్నాడు మురళి "ప్రక్కవాటానుండి వస్తూ అయితే మీరు మాట్లాడుకుంటూ ఉండండి ఇప్పుడే వస్తాను" అని, "అమ్మాయ్ లతా మురళికూడా వచ్చాడు రెండుకప్పుల కాఫీ పట్రా" అని లోపలి వినిపించేలా కేకపెట్టి ప్రక్కవాటా వైపు వెళ్ళారు.

"ఏమోయ్ వారంరోజులుగా దర్శనాలులేవు ఏమైపొయ్యావు? ఎందుకు రావటము లేదా అని రోజూ అనుకుంటున్నాము మా మాటకేమి గాని మాలత అవస్థచూడలేక ఛస్తున్నామనుకో" అన్నాడు మురళి కాఫీ కప్పులతో వస్తున్న లతను చూసి అల్లరిగా నవ్వుతూ. "నీ ఫ్రెండ్ రాలేదని రోజూ అనుకుంటున్నది నువ్వుకాదూ? నామీద చెబుతావెందుకు. వారం కాదు నెల అయినా నాకేం బాధ లేదు" అన్నది లత ఉక్రోషంగా. ఆమె ఉక్రోషంచూసి ప్రసాద్, మురళి నవ్వుకున్నారు.

సొంత అన్నాచెలెళ్ళు కాకున్నా అంతకంటే ఎక్కువగానే పెరిగారు వాళ్ళు. చిన్నప్పటి నుంచి ప్రక్క ప్రక్క వాటాలలో ఉంటూ కలసి పెరిగినందుకు వాళ్ళిద్దరికీ చనువెక్కువ. లత ఒక్కతే సంతానమైనా మురళిని చూసి కొడుకులేని లోటు తీర్చుకుంటున్నారు లత తల్లిదండ్రులు. లత, ప్రసాద్‌ల ప్రేమ వ్యవహారము మురళికికూడా తెలుసు. అందుకే అతను ఆటలు పట్టిస్తూ ఉంటాడు అప్పుడప్పుడు.

* * *

లత ఇప్పుడు ఫైనల్ ఇయర్‌లోకివచ్చింది. ఈ మధ్యకాలంలో కొన్నిమార్పులు జరిగాయి. లత వాళ్ళ నాన్నగారికి ప్రమోషన్ రావటం, ప్రసాద్‌కు వేరే ఊరికి ట్రాన్స్‌ఫర్ కావటము లాటి మార్పులు జరిగాయి.

ప్రసాద్‌కు ట్రాన్స్‌ఫర్ అయిన విషయం తెలియగానే లత ఎంతో బాధపడింది. "వారం రోజులు ఉండలేకపోయాను నిన్ను విడిచి, ఇకమీదట నెలల తరబడి ఎలా ఉండాలో నిన్ను విడిచి" అన్నది లత దిగులుగా

ప్రసాద్ వెళుతూ ఉన్నప్పుడు, "ఇరత త్వరగా విడిపోవలసి వస్తుందని అనుకోలేదు నేను. నాకు వీలైనపుడు వస్తూఉంటాను. రెగ్యులర్‌గా ఉత్తరాలు వ్రాస్తూ ఉండు. ఇప్పుడు మనకు ఉత్తరాలే శరణ్యము వారం వారం నేనూ తప్పకుండా వ్రాస్తూ ఉంటాను. అలా దిగులు పడకు, ధైర్యంగా ఉండు. అయినా ఇంకెన్ని రోజులు. నీ ఫైనల్ ఎక్జామ్స్ కాగానే మన పెళ్ళి విషయము మీ నాన్నగారితో మాట్లాడతాను. అంతవరకూ ఓపిక పట్టాలి మనం. తప్పదు చదువు కూడా ముఖ్యమే కదా" అని ధైర్యం చెప్పి వెళ్ళిపోయాడు ప్రసాద్.

* * *

ఈ ఎడబాటు ఇద్దరికీ బాధగానే ఉంది. ఇద్దరూ ఉత్తరాలతోనే తృప్తిపడటము నేర్చుకున్నారు.

బ్యాంకులో పనిచేసుకుంటున్న ప్రసాద్‌కు ఉత్తరం తెచ్చి ఇచ్చాడు మెసెంజరు. ఉత్తరం చూడగానే లత వ్రాసిందని గ్రహించి చేస్తున్న పని ఆపి ఉత్తరం చించాడు ప్రసాద్.

డియర్ ప్రసాద్,

నీకు నేనిలా ఉత్తరం వ్రాయవలసి వస్తుందని కలలోకూడా అనుకోలేదు. కాని వ్రాయవలసిన పరిస్థితి ఏర్పడింది. అనుకున్నవి అనుకున్నట్లుగా అందరికి జరగవు. ఏ కొద్దిమందో అలాటి అదృష్టవంతులు. నీతో జీవితము పంచుకోవాలన్న నా కోరిక త్వరలో తీరబోతుందనే ఇన్నాళ్ళు అనుకున్నాను. కాని నా కోరిక కోరికగానే మిగిలిపోయే పరిస్థితి వచ్చింది. మా నాన్నగారు నాకు వేరేసంబంధము నిశ్చయము చేశారు. అప్పుడు మన సంగతి ధైర్యంచేసి మా నాన్నగారికి చెప్పేశాను నా కోరికను నాన్నగారు మన్నించలేదు ఈ అబ్బాయి ప్రసాద్‌కంటే అన్నివిధాలా పైస్థాయిలో ఉన్నాడు. నీ మంచి చెడ్డా నీకంటే మాకే బాగా తెలుసు. కనుక నేను చూసిన సంబంధానికి ఒప్పుకో అన్నారు. వాళ్ళ అంగీకారమైతే తప్ప వాళ్ళను ఎదిరించి నేనేమి చెయ్యలేను. అందుకని నేను నాన్న చూసిన అబ్బాయినే పెళ్ళి చేసుకోవటానికి నిశ్చయించుకున్నాను. ఇందులో నా తప్పేమిలేదని అర్థం చేసుకుంటావనుకుంటాను. ఒకటి రెండు రోజులలో శుభలేఖ పంపుతాను.

ఇట్లు
నీ స్వంతము కాలేని
లత

ఉత్తరము చదవటం ముగించిన ప్రసాద్‌కు ఏమీ అర్థముకాలేదు. మెదడంతా మొద్దుబారినట్లయింది. ఏమిటిది? లతకు పెళ్ళి సంబంధము నిశ్చయమైందా? ఇదంతా నిజమేనా కలా అనుకున్నాడు. అంతలో ఎవరో కస్టమర్ రావటముతో ఆలోచనలకు స్వస్తి చెప్పి వచ్చిన లతనికి కావలసినపని పూర్తిచేసి, ఇక పనిచెయ్యబుద్ధికాక ఆ రోజుకి సెలవుపెట్టి భారమైన మనసుతో బయటపడ్డాడు.

రూమ్‌కువచ్చి బట్టలైనా మార్చకుండా అలానే మంచంమీద వాలిపోయాడు. ఇలా ఎందుకు జరిగిందో అర్థంకాలేదు ప్రసాద్‌కు. నా కంటే హోదాకలవాడైనా అంత త్వరగా లత ఒప్పుకోకుండా ఉండవల్సింది. వాళ్ళ నాన్నగారి బలవంతమేకాని తన తప్పేమీ లేదని వ్రాస్తుంది. నాకు ముందుగా ఉత్తరం వ్రాసి ఉండవచ్చుకదా. తను వెళ్ళి వాళ్ళనాన్నగారితో మాట్లాడేవాడు. అప్పుడెలా ఉండేదో. మాటమాత్రమైనా తెలపకుండా ఎంతపని చేసింది లత. ఎంతైనా ఆడవాళ్ళింతే. డబ్బు హోదా ఉంటే చాలు, మనసు అక్కరలేదు. నన్ను ఇన్నాళ్ళూ కాలక్షేపానికి ఉపయోగించుకుంది. ఇప్పుడు ఒక ఉత్తరంలో నా నుంచి తప్పించుకోవాలని చూస్తుంది అనుకున్నాడు బాధగా. వాళ్ళిద్దరూ కలసి గడిపిన క్షణాలు, లత అలుక, వాళ్ళ చిలిపి తగాదాలు అన్నీ గుర్తు వస్తున్నాయి ప్రసాద్‌కు. ఎంత త్వరగా మరచిపోగలిగింది లత అనుకున్నాడు. లతను గురించి ఆలోచిస్తూ, మధనపడుతూ అలా ఎంతసేపు ఉన్నాడో అతనికే తెలియదు. తలుపు తట్టినట్లు చప్పుడవటముతో లేచివిసుగ్గా తలుపు తీశాడు. "ఏమిటోయ్ ఎంతసేపు కొట్టినా తలుపు తియ్యవు. లతాదేవిగారి ధ్యానంలో ఉన్నావా ఏమిటి" అంటూ మురళి లోపలికి వచ్చాడు. తన మాటలకు జవాబియ్యకుండా, దిగులుగాఉన్న ప్రసాద్ వాలకం మురళికేమి అర్థంకాలేదు. ఇన్నిరోజులకొచ్చిన



## పున్నా!

ఏ ప్రదేశం పేరుచెప్పినా నేనక్కడ కొంతకాలం వున్నానంటాడు హరి. దాంతో గిరికి వళ్ళుమండుతుండి

ఓ రోజు -

"అయితే కుంతి ఆస్పత్రిలో వున్నావా?" కోపంగా అడిగాడు గిరి


"ఓ.... అక్కడకూడా వున్నా...." అన్నాడు హరి

"అబద్దం అక్కడ మగవాళ్ళను చేర్చుకోరు" గట్టిగా అన్నాడు గిరి

"నిజం.... నే అక్కడే పుట్టా" అన్నాడు హరి.

—ఐ పి. వాట్స్ (గోదావరిఖని)

లాటరీ టికెట్లు —రాగతిపండరి





## వారం, మాసం

'మీరు ఆంధ్రభూమి చదువుతారుకదూ !'

"మీకెలా తెలుసు ?"

'మీచేతిలోవున్న ఆంధ్రభూమి చూస్తుంటే మరోటికూడా తెలిసింది'

'ఏమిటండీ అది?'

అదే.... మీరు ఆంధ్రభూమి మాసపత్రిక కూడా చదువుతారుకదూ !'

'హ... హ.... హ.... మీరు బలేతెలివైన వారు'

'నేనుకూడా మీలాగే ..'

'నాలాగే అంటే ?'

"అదే నేనుకూడా మీలాగే ఆంధ్రభూమి చదువుతాను"

'ప్రతి వారం వారం.... మాసం మాసం.... హహహా....' శృతికలిపారిద్దరూ.

—ఉమ (హైద్రాబాద్)

తననుచూసి ఎంతోసంతోషిస్తాడనుకున్నాడు. కనీసం నవ్వనైనాలేదు. ఎందుకిలా ఉన్నాడు. ఏదోజరిగింది అనుకున్నాడు "ఏమిటోయ్ నీవాలకం, పది లంఘణాలు చేసినట్లు ఉన్నావు. ఒంట్లో గాని బాగుండలేదా ఏమిటి" అన్నాడు మురళి. మురళి మాటలు ఏమీ పట్టించుకోకుండా "లత పెళ్ళెప్పుడు?" అన్నాడు ప్రసాద్ ఈ ప్రశ్నతో మురళి పగలబడి నవ్వుతూ "నీకు తెలీకుండా లత పెళ్ళేమిటి. పెళ్ళి కొడుకుకు తెలియకుండానే పెళ్ళి జరుగుతుందా ఎక్కడైనా" అన్నాడు "అలా నవ్వకు" అని అరిచినంతపని చేశాడు ప్రసాద్. "ముందీ ఉత్తరము చదువు. అంతా నీకే అర్ధమౌతుంది" అని లత వ్రాసిన ఉత్తరము మురళికిచ్చాడు ఉత్తరము చదివిన మురళికి విషయమేమి అర్ధంకాలేదు ఇంటిప్రక్కనున్న తనకు తెలియకుండా లతకు పెళ్ళెప్పుడు నిశ్చయమైంది? మరి నిశ్చయము కాకుంటే ఇలా ఎందుకు వ్రాస్తుంది? అనుకుంటూ ఆలోచనలో పడ్డాడు. ఆలోచిస్తూఉన్న మురళి దృష్టి ఎదురుగా గోడమీదఉన్న కాలెండర్ మీద పడింది. ఎప్రిల్ అని పెద్ద అక్షరాలు కనిపించగానే విషయమంతా అర్ధమైంది మురళికి. ఆ అల్లరి పిల్ల ప్రసాద్‌ను ఫూల్ చేసి ఏడిపించటానికే వ్రాసి ఉంటుంది. అంతే, లేకుంటే లతపెళ్ళి నిశ్చయమైతే తనకు తెలియకుండా ఎలా ఉంటుంది అనుకున్నాడు ఆమాటే పైకి అన్నాడు మురళి. "అంతేనంటావా" అన్నాడు ప్రసాద్. "ముమ్మాటికీ అంతే" అన్నాడు మురళి. అప్పటికిగాని ప్రసాద్ మనసు కుదుట పడలేదు. మొత్తానికి ఫూల్‌ను చేసింది అని నవ్వుకున్నాడు ప్రసాద్. "అవునుగాని నాగొడవలోపడి నీ సంగతి పట్టించుకోనేలేదు నేను ఆసలు నీవెందుకు వచ్చావు? ఏమైనా పనిమీదవచ్చావా" అన్నాడు ప్రసాద్ "అవును బిజినెస్ పనిమీద వచ్చాను. పదిరోజులు నీ రూమ్‌లోనే మకాము వెయ్యదలచుకున్నాను. ఎప్పుడు రాలేదు రాలేదు అంటావుకదా అందుకని ఇప్పుడు నీకువినుగుపుట్టేవరకు ఉంటాను" అన్నాడు మురళి. "పదిరోజులుంటావా! చాలా సంతోషం అయితే ఈపదిరోజులూ హాయిగా గడచిపోతాయన్నమాట" అన్నాడు ప్రసాద్ సంతోషంగా "అయితే లతకు నీవు ఇక్కడకు వస్తున్నట్టు తెలిసే ఉంటుందికదూ" అన్నాడు ప్రసాద్ "తెలీదు. నేను వేరే ఊరువెళ్ళి అటునుంచి ఇటే రావలసివచ్చి వచ్చేశాను అమ్మకు, నాన్నకుకూడా తెలియదు. ఇప్పుడు ఉత్తరము వ్రాయాలి ఇంటికి" అన్నాడు మురళి "అయితే లతను నేనుకూడా ఒక ఆట ఆడిస్తాసి" అన్నాడు ప్రసాద్. "ఏ ఆటలైనా ఆడుకోండి మీరిద్దరూ, నాకు కొంచెంపనిఉంది ఇప్పుడే వస్తాను" అని బయటకు వెళ్ళాడు మురళి.

ప్రహద్ లతకు ఉత్తరం వ్రాయాలని కూర్చున్నాడు.

లతా,

నీ ఉత్తరం అందినది. నీ ఉత్తరముచూసి మొదట చాలా బాధపడ్డాను. ఏది జరిగినా మన మంచికేలే అని సరిపెట్టుకున్నాను. అంతకంటే నేనేమి చెయ్యగలను. నీకు పెళ్ళి నిశ్చయమైన తరువాత ఇప్పుడు నేనువచ్చి చేసేదేమిలేదు. నీకు నేను వ్రాయలేదు కాని నాకుకూడా మా అమ్మా, నాన్న వేరేసంబంధము చూశారు ఆ సంబంధానికి ముందు నేను ఒప్పుకోలేదు. కాని ఇప్పుడు నీ ఉత్తరము చూసిన తరువాత ఆ అమ్మాయినే చేసుకోవాలనుకుంటున్నాను. ఆ అమ్మాయి ఒక్కతే సంతానము వాళ్ళ తల్లిదండ్రులకు. వాళ్లు బాగా ఆస్తిపరులు. వాళ్ళ తదనంతరము ఆస్తి అంతా ఆ అమ్మాయికే చెందుతుంది. ఆ అమ్మాయినే చేసుకొమ్మని అమ్మ పట్టుపటింది. ఆ అమ్మాయిని చేసుకుంటే నా చెల్లెళ్ళ పెళ్ళిళ్ళు చేయటము సులభమౌతుందని అమ్మ ఆశ. అందుకనే నేనూ ఆ అమ్మాయినే చేసుకోవాలనుకుంటున్నాను. అమ్మాయినికూడా చూసివచ్చాను.


### నూతన యవ్వనం పొందండి



సెక్సు వ్యాధులను నివారించుటలో ప్రఖ్యాతి గాంచిన సెక్సు వైద్యులు. జీవితసుఖము లేనివారు. నరముల బలహీనత, ధాతు బలహీనత, సర్వవిధముల శక్తిని వృద్ధి చేయుటకు శక్తివంతులుగా, యవ్వన సంతోషములతో ఆనందమనుభవించండి. అనేక విధములుగా సాధారణ చికిత్స వలన ప్రయోజనము లేక విసుగు చెందిన వారు సర్వ విధముల సుఖము పూర్తిగా పొందియున్నారు. మీరు నిరుత్సాహముగా చాలాకాలమునుండి బాధపడుతున్నట్లయితే మాతో సంప్రదించండి దీర్ఘరోగములకు, చర్మ వ్యాధులకు చికిత్స పొందవచ్చును. సెక్సు బలహీనతలకు జయప్రదముగా చికిత్స చేయునని ప్రసిద్ధి పొందియున్న ప్రధాన వైద్యులు ...

**కవిరాజ్. డా॥ డి. హనుమంతరావు LIMS**

మహంకాళీ వీధి, సికింద్రాబాద్. (మహంకాళీ పోలీస్ స్టేషన్ వెనుక)

సంప్రదించు సమయం: ఉదయం 8 నుండి 12 వరకు

పగలు 3 నుండి 7 వరకు

సలహాఫీజు రు. 8 లు. మందుల చార్జీలు ప్రత్యేకం.

నోట్ ప్రతినెల, 4-5 తేదీలలో విశాఖపట్నం, హోటల్‌ఊటి, డాబాగార్డెన్స్ ఫోన్: 62493

ఆదివారం ఉదయం 8 నుండి 12 వరకే

నీకు కోపము వస్తుందేమోగాని నీకంటే చాలా బాగుంది అమ్మాయేకాదు అమ్మాయి వెనుక నున్న ఆస్తికూడా బాగుంది. త్వరలో శుభలేక పంపుతాను. వీలైతే తప్పకుండారా. నాభార్యకు పరిచయము చేస్తాను. అన్నట్లు ఆమె పేరు చెప్పటము మరచిపోయాను. ఆమె పేరు 'కమల' బాగుందా. పెళ్ళికి వస్తావుకదూ. ఉంటాను.

ఇట్లు
కమలాప్రసాద్

* * *

ఏదో నవల చదువుతూ కూర్చున్న లతకు పోస్ట్‌మెన్ కేక వినిపించింది. అతడందించిన కవరు అందుకుంటూ ప్రసాద్ రైటింగ్‌లా ఉంది అనుకుంది అడ్రసు చూస్తూ నా ఉత్తరముచూసి ఏమనుకున్నాడో. ఏప్రిల్ ఫూల్ చేశానని అర్ధంకాక బహుశా తిడుతూ వ్రాసి ఉంటాడు అనుకొని నవ్వుకుంటూ ఉత్తరము చదవటము మొదలుపెట్టింది అక్షరాల వెంబడి ఉత్సాహంగా పరుగులుతీసిన కళ్ళు ఉత్తరము పూర్తయ్యేసరికి నీళ్ళతో నిండిపోయాయి, ఊహించనిది ఎదురయ్యేసరికి బిత్తరపోయింది లత. ఏమిటిది ఇలావ్రాశాడు తమాషాకు వ్రాయలేదుకదా అనుకుంది. తమాషాకే అయిఉంటుందిఅని మనసును సమాధాన పరచుకుంది. ఈ విషయం తల్లిదండ్రులకు చెబుదామా, వద్దా, ఒకవేళ నిజమే అయితే ముందే ఎందుకు చెప్పలేదని కోప్పడతారు. తమాషాకు అతను వ్రాసిఉంటే తను నవ్వుల పాలు అవుతుంది. ఎలా? ఏమిటి చెయ్యటము అని తనలోతనే మధనపడుతూ రెండురోజులు అస్తిమితంగా గడిపింది. రెండు రోజుల తరువాత శుభలేఖ రానేవచ్చింది ప్రసాద్ నుంచి. దానిని చూడగానే తల గిర్రునతిరిగినట్లయింది లతకు ఎంతపని జరిగింది. అయితే ప్రసాద్ వ్రాసింది తమాషాకు కాదన్నమాట అనుకోగానే దుఃఖం కట్టలు త్రెంచుకువచ్చింది లతకు. ఏదో పనిమీద హాలులోకి వచ్చిన కమలమ్మగారు చేతిలో కార్డు పట్టుకొని లత ఏడవటము చూసి ఆశ్చర్యపోయారు. ఏదైనా అశుభం జరగలేదుకదా అని కంగారుపడ్డారు. "ఏమిటమ్మా అది, ఎక్కడనుండి?" అని అడిగారు ఆత్రుతగా. ఏమీ చెప్పలేక కార్డు చేతిలో పెట్టింది లత. దాన్ని చూసి కమలమ్మగారు కూడా బాధపడ్డారు. అయ్యో! ప్రసాద్‌కు పెళ్ళి నిశ్చయమైందా! నిన్ను ఇద్దామనుకున్నాము అన్నారు బాధగా. మీరు అనుకోవడమేమిటమ్మా. మేమూ అనుకున్నాము అనుకున్నది లత మనసులో.

ఆఫీసునుంచి వచ్చిన రంగనాధంగారు డిగులుగా ఉన్న భార్యను, లతనుచూసి ఏమిటలా ఉన్నారు,ఏమైంది అన్నారు కంగారుగా. శుభలేఖ చెతిలోపెట్టారు కమలమ్మగారు మౌనంగా, శుభలేఖచూసిన రంగనాధంగారుకూడా బాధపడ్డారు. "అమ్మాయి చదువు పూర్తి అయిన తరువాత అడుగుదామనుకున్నాను లతను చేసికొమ్మని. కాని ఇంతలోనే చేజారిపోయాడు" అనుకున్నారు నిష్పృహగా. అన్నీ మనమనుకున్నట్లే జరగవు. అలా జరిగితే ఇంకేముందీ అన్నారు వేదాంత ధోరణిలో.

తను వ్రాసిన ఉత్తరముగురించి ఇప్పుడైనా చెబితే మంచిదేమో అనిపించింది లతకు. అలా రాసినందుకు కోప్పడతారేమో అని భయపడింది. ఏమైనాకానీ జరిగిన విషయము చెప్పేస్తే మనసు తేలిక అవుతుంది అనుకొని తాను వ్రాసిన ఉత్తరము గురించి, ప్రసాద్ వ్రాసిన ఉత్తరముగురించి అంతా చెప్పింది. విషయం విన్న రంగనాధంగారు బాధపడ్డారు. నీవు తమాషాకైనా అలా వ్రాసి ఉండాల్సింది కాదు అన్నారు ఆ మాటలతో లత ముఖం వివర్ణమైంది నేనువెళ్ళి విషయమేమిటో తెలుసుకొనివస్తాను బాధపడకు అని అప్పటికప్పుడే బయలుదేరివెళ్ళారు రంగనాధంగారు.

* * *

"ఎవరో మీకోసం వచ్చారు" అన్న ఇంటి వారబ్బాయి కేకవిని 'ఎవరా' అని బయటకు వచ్చిన ప్రసాద్ రంగనాధంగారిని చూచి ఆశ్చర్యపోయాడు "నమస్కారమండీ! ఇప్పుడేనా రావడం, రండి లోపలకు" అంటూ లోపలికి దారితీశాడు ప్రసాద్. సంధ్య చీకట్లు అలుముకుంటూ ఉన్నాయి. మసక చీకటి ఆవరించి ఉన్న రూమ్‌లో లైటువేస్తూ కూర్చుండి అన్నాడు ప్రసాద్. ఏమై ఉంటుంది? ఈయనెందుకు వచ్చారు. ఏదో లతను ఏడిపిద్దామనుకున్నాడుకాని ఈయనే ఇలా బయలుదేరి వస్తారని మాత్రము ఊహించలేదు. అసలాయన దానికోసమే వచ్చారో, ఎందుకు వచ్చారో అనుకుంటూ తనూ ఒక కుర్చీలో కూర్చు



ఇషం


"డబ్బు పాపిష్టిది అందుకే డబ్బున్న వాళ్ళంటే నాకు అసహ్యం అంది రాణీ రాజాతో

"అయితే నేను డబ్బున్నవాడ్నేగా! అన్నాడు రాజా.

"కావచ్చు....కానీ అది మీ నాన్న సంపాదించింది. అందుకే నువ్వంటే నాకిష్టం" అంది రాణి గారాలుపోతూ

—ఎమ్. మోజెస్ (విజయవాడ)

బాగాలేదు —జి. శారద





**నయం!**

తలనొప్పిగావుందని కురీచిలో కూర్చుండి పోయాడు రావు

“తలనొప్పి అంటున్నారు, వేడివేడి కాఫీ ఇవ్వనా?’ అంది గీత.

‘వద్దు గీతా! ఆ కాఫీకన్నా ఈ తలనొప్పే నయం’ ఠక్కున అన్నాడు రావు

—ఐ.పి. వాట్స్ (గోదావరిఖని)

న్నాడు ప్రసాద్. ఉపోద్ఘాతమేమీ లేకుండానే మొదలుపెట్టారు రంగనాధంగారు. “నీకూ, లతకు పెళ్ళిచేయాలని మేము ఎప్పటినుంచో అనుకుంటున్నాము. అందుకనే మీ ఇద్దరి స్నేహానికి మేము అభ్యంతరము చెప్పలేదు. ఇప్పుడు నీకు పెళ్ళి నిశ్చయమైందని తెలిసింది. కేవలం మా ఉద్దేశ్యమే అయితే నీకు వేరే సంబంధము నిశ్చయమైందని తెలిసిన తరువాత కూడా వచ్చి ఇలా అడిగి నిన్ను ఇబ్బంది పెట్టేవాడిని కాను. కాని లతకు కూడా నీపై ఇష్టముంది. నా కూతురి కోర్కె తీర్చటము నా కర్తవ్యము కాబట్టి లతను చేసికొమ్మని నిన్ను అడగాలని వచ్చాను. పోతే కట్నం అంటావా సాధ్యమైనంతవరకు ఎక్కువ మొత్తం ఇవ్వటానికే ప్రయత్నిస్తాను. దానిపైన నీఇష్టం. లతను దృష్టిలోఉంచుకొని ఆలోచించి నీ నిర్ణయంతెలుపు” అన్నారు రంగనాథంగారు. దాంతో విషయమంతా అర్ధమైంది ప్రసాద్‌కు. జరిగినవిషయం ఆయనకు చెప్పటానికి కొంచెం సిగ్గుపడ్డాడు. అయినా చెప్పక తప్పదు కాబట్టి రంగనాథంగారితో ఇలా అన్నాడు. “మీరు మన్నిస్తానంటే అసలు విషయం చెబుతాను లత నాకు వ్రాసిన ఉత్తరం గురించి మీకు తెలిసేఉంటుంది, అది చదివిన తరువాత మొదట నేనూ బాధపడ్డాను కాని లత నన్ను ఫూల్‌నిచెయ్యాలని అలావ్రాసిందని తరువాత మురళి ద్వారాతెలిసింది. దానితో నాకు కూడా లతని ఏడిపించాలనిపించింది. అందుకే చిన్న తమాషాచేశాను. కాని అది మీదాకా వస్తుందని మిమ్మల్ని ఇంతశ్రమ పెట్టవలసి వస్తుందని మాత్రం అనుకోలేదు. లత తప్ప నా మనసులో ఇంకెవరూలేరు. మిమ్మల్ని శ్రమ పెట్టినందుకు క్షమించండి” ప్రసాద్ మాటలు విన్న రంగనాథంగారు భళ్ళున నవ్వి “భలే వాళ్ళోయ్ మీరిద్దరూ ఇద్దరికిద్దరూ సరిపోయారు. ఎంతహడలగొట్టారు. అయితే ఇదంతా ఒట్టిదేనన్నమాట. ఇప్పుడు తేలికగా వుంది నామనను. వెంటనేవెళ్ళి లతకుకూడా ఈవిషయం చెప్పాలి. తననికాదన్నావని ఆస్తి కోసం వేరేపెళ్ళి చేసుకోబోతున్నావని బాధపడుతోంది పిచ్చిపిల్ల. వస్తానోయ్ మరి” అన్నారు రంగనాథంగారు లేచినిలబడుతూ.

* * *

నాన్నగారు ఎప్పుడువస్తారా అని ఎదురుచూస్తున్న లత తలుపుచప్పుడుకాగానే వెంటనే వెళ్ళి తలుపుతీసింది. లోపలికివచ్చిన రంగనాథంగారు అలసటగా వాలుకుర్చీలో కూర్చుంటూ “అంతా చెయ్యిదాటిపోయింది” అన్నారు. అంటే ప్రసాద్‌కు పెళ్ళి నిశ్చమైన మాట నిజమేనన్నమాట అనుకుంది లత. అంతవరకు ఎదలో మినుకుమినుకుమంటున్న ఆశాదీపం ఆరిపోయింది. అలికిడివిని కమలమ్మగారుకూడా బయటకువచ్చారు. “ఏమైందండీ ఏమన్నాడూ ఆ అబ్బాయి” అన్నారు కమలమ్మగారు ఆత్రుతగా. “ఏముందీ అతనికి పెళ్ళి నిశ్చయమైనమాట నిజమే. శుభలేఖ కూడా పంపాడుకదా అందుకనే. లత వ్రాసినఉత్తరం చూసి మనసు మార్చుకున్నాడట. ఇప్పుడు నేనువెళ్ళి అసలువిషయంచెబితే ఇప్పుడు నేనేంచెయ్యలేనండీ అన్నిఏర్పాట్లు జరిగిపోయాయి. శుభలేఖలుకూడా అందరికీ పంపేశాము, క్షమించండి అన్నాడు” అని చెప్పారు రంగనాథంగారు లతను ఓరకంట గమనిస్తూ. లత ఇకఅక్కడ నిలబడలేక లోపలకు వెళ్ళిపోయింది జారిపడుతున్న కన్నీళ్ళను తుడుచుకుంటూ. ఇంకా బాధపెట్టడం బాగాలేదనిపించింది రంగనాథంగారికి. అందుకే లతను దగ్గరగారమ్మని పిలిచి “బాధపడకమ్మా, అక్కడ ఏమీఅయిపోలేదు. నీవు తమాషాకు వ్రాశావని తెలిసి అతనూ నిన్ను ఏడిపించాలని అలా వ్రాశాడట. మన మురళి ఏదోపనిమీదవెళ్ళి


డైరెక్టుగా 1 సం॥లో B.A, B.COM, M.A, M.COM
AUTOMOBILE ENGINEERING COURSE
ఇండస్ట్రియల్ జాబ్ ట్రయినింగ్ (I.T.I) కోర్సులు
TELEPHONE/TELEX OPERATOR COURSE
టీచర్స్ ట్రయినింగ్, B.Ed / M.Ed
SALES/MEDICAL REPRESENTATIVE COURSE
అగ్రికల్చర్/అకౌంటెన్సీ/మేనేజ్‌మెంట్ కోర్సులకు
OFFICE SECRETARY
HOME SCIENCE DIP COURSE
HOTEL MANAGEMENT DIP COURSE
DIPLOMA IN LIBRARY SCIENCE
ప్రైవేటుగా MBA/LAW/Ph.D
పోస్టల్, ఓరల్ శిక్షణ
ప్రాస్పెక్టస్ రు.5/(మ.ఆ)
ప్రసాద్ కామర్స్ కాలేజి (Recog)
బృందావన్ గార్డెన్స్
గుంటూరు-522006
DIRECTOR: Ch. ప్రసాద్ M.COM, L.L.B, F.I.C.A

నీకు ఏసంబంధం కుదరలేదని చెప్పాడట. అతను చెప్పేవరకు నీవు వ్రాసిన విషయం నిజమేఅనుకొని అతనుకూడా బాధపడ్డాడట. అయినా ఇలాటి విషయాలు తమాషాకైనా వ్రాయకూడదు తల్లీ. తమాషాకుచేసినవే ఒక్కొక్కసారి జీవితాలనుకూడా మార్చివే స్తాయి. మన మురళివెళ్ళి అసలువిషయం చెప్పాడుకాబట్టి ప్రసాద్‌కు విషయమేమిటో తెలిసింది. లేకుంటే అతను ఇదినిజమేఅను కొని రోషంతో వేరేఅమ్మాయితో పెళ్ళినిశ్చ యంచేసుకుంటే అదిఎంత బాధాకరంగా ఉండేది మనఅందరికీ. తమాషా చెయ్యవచ్చు కాని ఇలాటివిషయాలలోకాదు" అన్నారు రంగనాథంగారు లతకు బుద్ధిచెపుతున్న ధోర ణిలో. చేసింది తప్పేనని ఒప్పుకున్నట్లుగా తలవంచుకుంది లత. రెండురోజుల్లో వస్తానని చెప్పమన్నాడు ప్రసాద్ అన్నారు రంగనాథం గారు లత తల ఆప్యాయంగా నిమురుతూ. లతకు సంతోషంతో కళ్ళనీళ్ళు తిరిగాయి ఈసారి. ఎంతగండం తప్పిపోయింది అను కుంది మనసులో. ఎప్పుడెప్పుడు రెండు రోజులు గడుస్తాయాఅని అప్పటినుంచే క్షణాలు లెక్కపెట్టుకోవడం మొదలుపెట్టింది లత.

* * *

ఏదో ఆలోచిస్తూ పరాకుగానడుస్తున్న రంగ నాథంగారు ప్రక్కనే కారు ఆగడంచూసి యథాలాపంగా కారులోకి చూశారు. వెనుక సీటులో కూర్చున్నవ్యక్తి తనవైపుచూసి నవ్వి నట్లనిపించింది. ఎక్కడో చూసినట్లుందే, ఎవరుచెప్మా అనుకుంటూ అతనివైపేచూస్తు న్నారు రంగనాథంగారు, "ఏరా! అలా చూస్తున్నావేమిటి? గుర్తుపట్టలేదా నేను పర మేశ్వరాన్ని" అన్నారు పరమేశ్వరంగారు నవ్వుతూ. "అరె నువ్వా ఎవరా అనుకుంటు న్నాను" అన్నారు రంగనాథంగారు. కారు డోర్ తెరుస్తూ "రా, వెళుతూ మాట్లాడు కుందాము. అర్జెంటుపనేమిలేదుకదా" అన్నారు పరమేశ్వరంగారు. "నీవు కనిపించిన తరు వాత ఇంకా అర్జెంటు ఏమిటి? నీతోనే అర్జం టుగా మాట్లాడాలి" అని రంగనాథంగారు కారు ఎక్కారు. కారు స్పీడుగా ముందుకు సాగిపోతోంది. "నేను ఈ ఊరువచ్చి రెండు సంవత్సరాలు అవుతుంది. నీవిక్కడున్నావన్న సంగతే తెలియదు" అన్నారు పరమేశ్వరం గారు. "ఎలాతెలుస్తుంది? డిగ్రీ అయినతరు వాత ఎవరిదారి వాళ్ళదయింది ఉత్తరాలుకూడా ఇగిపోయాయి మనమధ్య కొన్నిరోజులకు. ఆ తరువాత నువ్వెక్కడున్నావో నాకుతెలియదు. నేనెక్కడున్నానో నీకుతెలియదు. అయినా రెండు సంవత్సరాలు ఒకేఊళ్లో ఉంటూకూడా ఇంతవరకు ఒకరికొకరు ఎదురుపడలేదంటే ఆశ్చర్యంగావుందికదూ" అన్నారు రంగనాథం గారు. కొంచెంసేపు ఇద్దరూ మౌనంగా కూర్చున్నారు. ఇన్ని సంవత్సరాల తర్వాత కలుసుకున్నాకూడా మాటలేకరువైనాయి ఇద్ద రికీ. వాళ్ళమనసంతాఆనందంతోనిండిపోయింది ఇద్దరూ గడచిన రోజులను, వారి స్నేహాన్ని తలుచుకుంటూ ఎవరికివారే మౌనంగా ఉన్నారు. కారు పెద్ద బంగళాముందు ఆగడ ముతో ఇద్దరూ ఈ లోకంలోకి వచ్చారు ఆలో చనలను కట్టిపెట్టి. "దిగు రామం, ఇదే మా ఇల్లు" అన్నారు పరమేశ్వరంగారు.



## గోపీ అవార్డు

"అన్ని రంగాలమాదిరిగానే ఇకనుంచీ రాజకీయ నాయకులకు కూడా ఇస్తున్నారట: ఈ సంవత్సరం బడా నాయకుడు భద్రయ్య 'గోపీ' అవార్డు గెలుచుకున్నాడు" అన్నాడు రామారావు రంగారావుతో


"గోపీ అవార్డా: అదేమిటి?" అడిగాడు రంగారావు

"అంటే గోడమీద పిల్లి అని అర్థం ఒకే ఏడాదిలో అయిదు పార్టీలు మార్చి నందుకు ఇచ్చారులే అవార్డు" అన్నాడు రామారావు

—యు హనుమంతరావు (అమ్మనబ్రోలు)

పరమేశ్వరంగారి భవంతినీచూసి ఆశ్చర్య పోయారు రంగనాధంగారు. చదువుకునే రోజుల్లో ఇద్దరూ ప్రాణ స్నేహితులే కాని అతని ఆస్తిపాస్తులగురించి వివరాలు తెలియవు రంగనాధంగారికి శ్రీమంతుడని తెలుసుకాని హాస్టల్‌లోవుండి చదువుకోవడంవల్ల అతని ఆస్తి వివరాలు తెలియనందువలన ఇంత ధన వంతుడని తెలియదు రంగనాధంగారికి. మేడ దిగివస్తున్న శేఖర్‌ను తన కొడుకుగా పరిచయం చేశారు పరమేశరంగారు రంగనాధంగారికి. ఒక నిముషం వారిదగ్గర కూర్చుని పని ఉందని ఇద్దరిదగ్గరా సెలవుతీసుకుని బయటకు వెళ్ళిపో యాడు శేఖర్. "ఎంత మందిరా పిల్లలు?" అనడిగారు రంగనాధంగారు శేఖరం వెళ్ళి పోయినవైపే చూస్తూ. "శేఖర్ ఒక్కడేరా. శేఖర్ పుట్టిన ఆరునెలలకే వాళ్ళమ్మ కన్ను మూసింది అన్నారు పరమేశ్వరంగారు అరె! ఎంతపని జరిగింది. అయితే అంత పసివాడ్ని ఒక్కడివే ఇంతవాడ్ని చేశావన్నమాట అన్నారు రంగనాధంగారు". "అవునురా. తల్లీ తండ్రీ నేనే అయిపెంచాను. ఇప్పుడు ప్రయో జకుడయ్యాడు. నా కొడుకని కాదుగాని వాడు చాలా బుద్ధిమంతుడు. ఇక పెళ్ళి చెయ్యట మొక్కటే మిగిలి ఉంది. వాడు ఆదర్శవాది. కానీ కట్నం తీసుకోడట" అన్నారు నవ్వుతూ పరమేశ్వరంగారు. రంగనాధంగారు ఏదో అనబోయేంతలో "నా సంగతికేమిటి కాని నీ సంగతులేమిటో చెప్పు. నీకెంతమంది పిల్లలు?

అడక్కు— -సాయికృష్ణ ప్రసాద్





### ప్రేమిస్తారు

"హాలీవుడ్ నటులకంటే భారతీయ నటులంటేనే నాకెంతో ఇష్టం" అంది ప్రముఖ విదేశీ నటి ఓ జర్నలిస్ట్‌తో.

"కారణం ఏమిటి?" అడిగాడు జర్నలిస్ట్

"భారతీయ నటులు ప్రేమిస్తారు. కాని పెళ్ళిమాట ఎత్తరు" వాపోయలుపోతూ అంది హాలీవుడ్ నటి

-ఎమ్ మోజెస్ (విజయవాడ)

ఏమిచేస్తున్నారు". అని అడిగారు పరమేశ్వరం గారు. "ఒక్కా కూతురేరా. పేరు లత. బి ఏ. చదువుతూంది. అదవగానే పెళ్ళిచేసేయాలనుకుంటున్నాము" అన్నారు రంగనాధంగారు. "ఏదైనా సంబంధం కుదిరిందా" అన్నారు పరమేశ్వరంగారు సాలోచనగా. కుదిరింది అని చెప్పబుద్ధికాలేదు రంగనాధంగారికి పరమేశ్వరంగారి ఐశ్వర్యం చూసినప్పటినుంచీ అతని మనస్సు విచిత్రంగా మారిపోయింది. ఎలాగైనా లతను ఈ ఇంటికోడల్ని చేస్తే అనిపిస్తుంది అంతరాంతరాలలో. ఛ డబ్బుకోసం ప్రేమికులను విడదీస్తావా అని అంతరాత్మ నిలవేస్తుంది. నా కూతురు సుఖపడుతుంది ఈ ఇంట్లో. నా కూతురి సుఖమే నాకు కావాలి. ప్రసాద్‌కు ఇంకా బరువు బాధ్యతలున్నాయి. అప్పుడు ఒప్పుకున్నానూ అంటే ఏదో ఇద్దరూ ఇష్టపడ్డారుకదా అనుకున్నాను. పైగా ఏసంబంధమూ అప్పుడు నా దృష్టిలోలేదు అని అంతరాత్మకు సర్దిచెప్పుకున్నారు రంగనాధంగారు.

"నేను అమ్మాయి పెళ్ళిగురించి అడిగితే నీవేదో ఆలోచనలో పడ్డట్టున్నావు" అన్నారు పరమేశ్వరంగారు. "ఆ. ఏంలేదురా. ఏదో పరాకు అంతే. అమ్మాయికి ఇంకా ఎక్కడా కుదరలేదు" అన్నాడు కొంచెం తడబడుతూ రంగనాధంగారు. కొంతసేపు గత స్మృతుల్ని తలచుకున్నారిద్దరూ. వెంకన్న తెచ్చిన కాఫీ తాగి "మరి నేనొస్తానురా. మా ఇంటికి ఒకసారి తప్పకుండా రావాలి నువ్వు" అని ఆహ్వానించి వెళ్ళిపోయారు రంగనాధంగారు.

* * *

ఇంటిముందు కారు ఆగడము చూసి ఆశ్చర్యంగా ఎవరబ్బా అనుకుంటూ జడ అల్లుకుంటున్న దల్లా అలాగే బయటకు వచ్చింది లత. "ఏమ్మా మీ నాన్న ఉన్నాడా ?" అన్నారు పరమేశ్వరం గారు కారు దిగుతూ ఈ అమ్మాయి వాడి కూతురే అయి ఉంటుంది అనుకొని. "ఉన్నారు రండి అని" ఎవరో ఈయన అనుకుంటూ లోపలఉన్న రంగనాధం గారిని పిలుచుకు వచ్చింది. ఎవరా! అని వచ్చిన రంగనాధం గారు పరమేశ్వరం గారిని చూసి సంతోష పడ్డారు. "ఇతను నా స్నేహితుడు పరమేశ్వర మమ్మా. ఇప్పుడేదో విడిపోయాము గాని అప్పుడు మాది విడిపోని జంటలే" అన్నారు రంగనాధంగారు నవ్వుతూ. "మా




అమ్మాయి లత ఇప్పటికి అర్థమయ్యే ఉంటుంది ఆ విషయం" అన్నారురంగనాధంగారు "నీవు చెప్పకుండానే తెలిసింది లేరా" అన్నారు పర మేశ్వరం గారు. ఇద్దరూ కబుర్లలోకి దిగటము చూసి లోపలికెళ్ళి పోయింది లత.

లతను చూసిన తరువాత పరమేశ్వరంగారు అమ్మాయి లక్షణంగా ఉంది. శేఖర్‌కు ఈ అమ్మాయినిస్తే బాగుంటుంది. కట్నం తీసు కోకుండా సామాన్య కుటుంబంలోనుంచివచ్చిన అమ్మాయిని చేసుకోవాలన్న వాడి కోరికా నెర వేరుతుంది. నా స్నేహితుడితో సంబంధం గట్టి పడు తుందంటే నాకూ సంతోషంగాఉంటుంది అనుకున్నారు. ఆ మాటే పైకి అన్నారు రంగ నాధం గారితో. తను అడగాలనుకున్నది పర మేశ్వరం గారే అడిగేసరికి రంగనాథంగారు సంతోషంతో ఉక్కిరి బిక్కిరి అయ్యారు. "అలాగేరా. నీవడిగిన తరువాత కాదంటానా" అన్నారు రంగనాథంగారు. రంగనాథం గారి అంగీకారం పరమేశ్వరం గారిని సంతోష పెట్టింది. "మనిద్దరికీ అంగీకార మయింది. అంతవరకూ బాగానే ఉంది. మరి వాళ్ళిద్దరూ కూడా ఒకరినొకరు చూసుకొని ఒప్పుకుంటే బాగుంటుంది" అన్నారు పరమేశ్వరంగారు. "దాని దేముంది. ఆ ఏర్పాట్లేవో నేను చూస్తాను" అన్నారు రంగనాథం గారు.

* * *

లత ఎంత ప్రయత్నించా, బెదిరించినా రంగనాథంగారు పట్టుసడలించలేదు. "శేఖర్‌ను చేసుకుంటే సుఖపడతావు ప్రేమ దేముంది పెళ్ళి అయిన తరువాత దానంత అదేవస్తుంది" అని అన్నారు. లత ఏమీ చెయ్యలేక తన పరి స్థితి వివరిస్తూ ప్రసాద్‌కు ఉత్తరము వ్రాసింది.

* * *

లత ఉత్తరము చూసిన ప్రసాద్ నవ్వు కున్నాడు. మళ్ళీ తమాషాకు వ్రాసి ఉంటుంది. అయినా ఏప్రిల్ కూడా కాదే. ఏప్రిల్‌లో అయితే ఈ సారి నమ్మనని ఇలా మధ్యలో వ్రాసి ఉంటుంది నన్ను నమ్మించాలని అని అనుకున్నాడు. ప్రసాద్ నుంచి జవాబు రాలేదు లతకు. లతకు కంగారు ఎక్కువైంది. పెళ్ళికి తారీఖు కూడా నిశ్చయించారు. "నన్ను దక్కించుకోవాలంటే త్వరగారా! ఎలాగైనా నేను నీతో వచ్చేస్తాను" అని లత మరల వ్రాసింది ప్రసాద్‌కు ప్రసాద్‌నుంచి ఈసారి కూడా జవాబు రాలేదు లతకు.

ప్రసాద్ తమాషాకే ఇలా వ్రాస్తున్నానను కుంటున్నాడేమొ. లేకుంటే ఎందుకు రాడు. మురళి కూడా సమయానికి ఊర్లో లేడు, ఏదో టూర్‌కని వెళ్ళి నెలరోజులయింది. మురళి ఉంటే ఎంత బాగుండేది పెళ్ళి పరిస్థితి అంతా వివరించేవాడు అనుకుంది దిగులుగా లత. చూస్తుండగానే పెళ్ళిరోజు దగ్గరకు వచ్చింది. తెల్లవారితే పెళ్ళి. ఆ రోజు రాత్రి లత వెక్కి వెక్కి ఏడ్చింది. ఒకసారి తమాషాకు వ్రాసి నందుకు రెండవసారి నిజమైనా నమ్మటము లేదు ప్రసాద్. నమ్మిఉంటే తప్పకుండా వచ్చే వాడు ఇప్పుడెలా? ఏం చేయాలి అనుకుంది ఏడుస్తూ లత. లత ఏమీ చెయ్యకుండానే లత పెళ్ళి శేఖర్‌తో జరిగిపోయింది.

పెళ్ళి అయిన తరువాత తన పెళ్ళి ఫొటో ఒకటి జతపరుస్తూ ప్రసాద్‌కు ఉత్తరం వ్రాసింది లత.

ప్రసాద్,

నేను ఇంతకు ముందు నీకు రెండు ఉత్త రాలు వ్రాశాను. బహుశా అందే ఉంటాయి. వచ్చి నన్ను నీతో తీసుకుపొమ్మని నా పరిస్థితి నంతా వివరిస్తూ నీకు వ్రాశాను. కాని నీవు పట్టించుకోలేదు. బహుశా తమాషాకు అలా వ్రాసి ఉంటాననుకొని ఉంటావు. అవునా? కాని నేను నిజంగానే వ్రాశాను. నా పెళ్ళికూడా జరిగిపోయింది. నీకు నమ్మకము కలగాలని మా పెళ్ళి ఫొటో కూడా జత పరుస్తున్నాను. ఇప్పుడైనా నేను వ్రాసింది నిజమేనని నమ్మ తావను కుంటాను. ఒకసారేదో తమాషా చేస్తే రెండవసారి కూడా తమాషాకే అని నీవు అను కోవటము నా దురదృష్టము. ఇలాజరగటములో నా తప్పు ఉంది, ఒప్పుకుంటాను. మరి నీ తప్పు ఎంతవరకు ఉందో నీవే ఆలోచించుకో. ఒక్కసారంటే ఒక్కసారి వస్తే నీకు నిజం తెలిసేది కదా. నీవు వచ్చిఉంటే అప్పుడు పరి స్థితి ఎలా ఉండేదో. ప్చ్! ఇప్పుడేమనుకొని ఏమి లాభం. ఇక ఉంటాను

ఇట్లు
లత.

ఉత్తరం చదివిన ప్రసాద్ స్థాణువై పోయాడు. *



హుషారాణి

అభిమాన నటి ఉషారాణి జర్నలిస్టులకి ఇంటర్వ్యూ ఇస్తోంది

"నా ఫాన్స్ అంతా నన్ను 'హుషారాణి' అనికూడా పిలుస్తారు" గొప్పగాచెప్పింది.

మర్నాడు సినిమా పత్రికలో ఇలా అచ్చ యింది 'ఉషారాణిని ఆమె అభిమానులు ఉసూర్రాణి అనికూడా పిలుస్తారు'

—ఎమ్. మోజెస్ (విజయవాడ)

దిగు —ఎ వి ఎమ్

